# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 21-05-2026** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1)** ప్రజల సంక్షేమం, పారదర్శక పాలన, వేగవంతమైన సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్న మంత్రి కె. అచ్చెన్నాయుడు.

**2)** కార్మికుల సంక్షేమానికి, నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.

**3)** ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.

**4)** రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రభుత్వం అధిక ఖర్చులు చేస్తోందని విమర్శించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి.

==========================

ప్రజల సంక్షేమం, పారదర్శక పాలన, వేగవంతమైన సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన మంత్రి... సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు నేరుగా సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.“ప్రజల వద్దకే ప్రభుత్వం” అనే లక్ష్యంతో ప్రజా దర్బార్‌లు నిర్వహిస్తూ తక్షణ న్యాయం అందిస్తున్నామని మంత్రి తెలిపారు

-----------------------------

కార్మికుల సంక్షేమానికి, నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన “నిర్మాణ సాంకేతికతలలో నైపుణ్యాభివృద్ధి”పై జాతీయ స్థాయి కార్యశాలలో మంత్రి ఈరోజు పాల్గొన్నారు. కార్మికుల నైపుణ్యాలు, సంక్షేమం, సామాజిక భద్రతా వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నిర్మాణ రంగానికి ప్రధాన ఆధారమైన కార్మికుల హక్కులను కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నూతన నిర్మాణ సాంకేతికత, డిజిటల్ పద్ధతులపై వారికి అవగాహన కల్పిస్తున్నామని మంత్రి తెలియజేస్తూ

వాయిస్..30.. సెకన్లు

--------------------------

రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ సూచించారు. ఎండల తీవ్రత - సన్నద్ధతపై సంబంధిత అధికారులతో అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వడదెబ్బ నివారణకు అన్ని స్థాయిల్లో వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయట తిరగకుండా ఉండాలని ప్రజలకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను వినియోగించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

--------------------------

విశాఖపట్నం నగర అభివృద్ధికి జీవీఎంసీ ప్రతిపాదించిన మూడు ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీభరత్ వెల్లడించారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకం కింద నేషనల్ అపెక్స్ కమిటీ ఈ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చిందని సామాజిక మాధ్యమం ద్వారా ఆయన ఈ రోజు తెలిపారు. మధురవాడ జోన్‌లో భూగర్భ మురుగునీటి వ్యవస్థ అభివృద్ధికి 658 కోట్లు, తాగునీటి సరఫరా వ్యవస్థ అభివృద్ధికి 725 కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు. అదనంగా 117 కోట్ల రూపాయలను నీటి సరఫరా వ్యవస్థ ఆధునీకరణ పునరుద్ధరణ ప్రాజెక్టుకు కేటాయించనున్నారని చెప్పారు. ఈ ప్రాజెక్టుల ద్వారా విశాఖపట్నంలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని శ్రీభరత్ తెలిపారు.

--------------------------

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈరోజు దర్శించుకున్నారు. దర్శనానంతరం రామనారాయణ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ, ప్రభుత్వం సంస్కృతి, సంప్రదాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు సంక్షేమం కార్యక్రమాలతో, అభివృద్ధి సమర్థవంతంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలియజేస్తూ,

వాయిస్ ..30..సెకన్లు

--------------------------

వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీవెంకటేశ్వర స్వామివారి దర్శనం వచ్చే భక్తుల రద్దీతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1, 2లోని అన్ని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. అలాగే నారాయణగిరి ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లలో కూడా భక్తులరద్దీ నెలకొంది. క్యూ లైన్లు బాట గంగమ్మ ఆలయం వరకు విస్తరించాయి. ప్రస్తుతం స్వామివారి సర్వదర్శనానికి 24 గంటలకు పైగా సమయం పడుతోందని, ఈ నేపథ్యంలో భక్తులు రేపు ఉదయం 6 గంటల నుంచి మాత్రమే క్యూలైన్‌లోకి రావాలని టిటిడి అధికారులు సూచించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు.

--------------------------

రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రభుత్వం అధిక ఖర్చులు చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటికే ఉన్న శాసన సభ, సచివాలయం వంటి నిర్మాణాలకు శాశ్వత నిర్మాణాల పేరుతో అదనంగా ఖర్చు చేస్తోందని విమర్శించారు.

..వాయిస్.. 25 సెకన్లు

---------------------------

మానసిక ప్రశాంతత కోసం యోగా, ధ్యానాన్ని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని అనంతపురం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పి. జగదీష్ సూచించారు. అనంతపురంలోని పోలీస్ పరేడ్ మైదానంలో పోలీసు సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక యోగా, ధ్యాన సాధన శిక్షణ కార్యక్రమంలో ఆయన ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ... నిరంతరం విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో యోగా, ధ్యానం మానసిక ప్రశాంతతను కలిగించడంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. పోలీసు సిబ్బంది తమ వృత్తిపరమైన బాధ్యతలను మరింత ఉత్సాహంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ తరహా సాధన కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

---------------------------

శాంతి..., సామరస్యాలను పెంపొందింపచేసి .... ప్రజలలో ఐక్యతా భావనను పాదు కొల్పజేయడం...., ఉగ్రవాద చర్యలను అరికట్టడమే లక్ష్యంగా ఈ రోజు జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం పాటిస్తున్నారు. 1991వ సంవత్సరం మే 21వ తేదీన తమిళ టైగర్ల ఆత్మాహుతి దళం జరిపిన బాంబు దాడిలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ హత్యకు గురైన ఈ రోజును ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటిస్తున్నారు. ఉగ్రవాదం, హింసాకాండలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచడం, ఉగ్రవాదం వల్ల కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు తెలియజేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్యోద్దేశం.

---------------------------

గిరిజన ప్రాంత మహిళల ఆర్థిక బలోపేతానికి, ఉపాధి కల్పనకు వన్ ధన్ వికాస్ యోజన కేంద్రాలు ఎంతో దోహదపడుతున్నాయని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పార్వతీపురం పరిధిలో ఏర్పాటు చేసిన వన్ ధన్ వికాస్ యోజన జీడిపప్పు తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఈ రోజు ఆకస్మికంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న గిరిజన మహిళా కార్మికులతో మాట్లాడిన కలెక్టర్... వారి పనితీరు, రోజువారీ ఉత్పత్తి సామర్థ్యం, కేంద్రం ద్వారా అందుతున్న లబ్ధిపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... గిరిజన మహిళల సహకారంతో తయారవుతున్న జీడిపప్పును ఆధునిక పద్ధతుల్లో ప్యాకింగ్ చేసి మార్కెట్‌లో ప్రత్యేక బ్రాండ్‌గా మార్చాలని సూచించారు.

=====================